# నిష్కృతి

శ్రీచరణ్ మిత్ర

శేఖరంబాబు డ్రాయింగ్‌రూంలోని అల్మారా వైపు చూసి నేను కాస్త గాబరావడ్డాను. ఆ స్థానంలో ఉండాల్సిన వెండి నెమలి విగ్రహం అక్కడ లేదు. ఒక్కసారిగా నాకు ఎంతో దిగులు అవరించినట్టు అయింది. ఆ విగ్రహంపై నేను ఎన్నో ఆశలు పెట్టుకున్నాను. ఈసారి నా అవసరానికి పనికి వచ్చేది, నా అవదను గట్టెక్కించేది అదే అనుకున్నాను. కానీ ఆ విగ్రహం ఏది?

కనిపించదేం?

ఆలోచనలతో నా మస్తిష్కం వేడెక్కి పోతోంది. ఇవ్వుడెలా?

లోపల శేఖరంబాబు స్నానం చేస్తున్న




ఆ విగ్రహంపై గత రెండ్రోజులుగా నా చూపులు ప్రసరిస్తూనే ఉన్నాయి. దానిని ఎలాగైనా కాజేయాలనే నా అలోచనను ఎవరో పసిగట్టినట్లున్నారు.

కొంపతీసి శేఖరంబాబుకు తనపై అను మానం వచ్చిందా?

"ఛ... ఛ... తను ఆ విగ్రహాన్ని తీసినా తనపై ఎవరికీ అనుమానం రాదు. ఎందుకంటే ఆ విగ్రహాన్ని శేఖరంబాబుకు పెళ్లినాడు బహూ కరించింది తనేకనుక. ఒకవేళనేను ఆ విగ్రహాన్ని కాజేసినా తనపై అలాంటి అభాండం మోవడా నికి సాహసించదు.

కానీ ఇవ్వుడెలా?

నేను ఆ విగ్రహాన్ని ఎలా అయినా కాజేసి, అమ్మి నాకు అత్యంత అవసరమైన పని ఒకటి చేయాలనుకున్నాను కానీ, ఇంతలో ఎవరో హఠాత్తుగా ఆ విగ్రహాన్ని అక్కడ నుండి తీసేశారు అన్నీ యదాస్థానంలో ఉండగా ఆ విగ్రహాన్నే ఎందుకు తీశారో?

చప్పుడు వినిపిస్తోంది.

ఇలాంటి నమయంలో ఆ చిన్ని విగ్రహాన్ని ఈజీగా చేజిక్కించుకోవచ్చు కానీ ఏది? ఎక్కడ పెట్టాడు?

నా కళ్లు గదంతా వరికిస్తున్నాయి. కానీ విగ్రహం జాడ మాత్రం తెలియడం లేదు. శేఖరంబాబులాంటి ధనవంతుడికి ఆ విగ్రహం ను ఒక మూల పెట్టడం తప్ప వేరే ప్రయోజనం ఏముంది? కానీ అది తన అవసరాని! పనిచేస్తుంది.

ఈ స్నేహితులు, బంధువులు తన అవసరా నికి ఎవరూ డబ్బు సహాయం చేయరు. నమ్మిన స్నేహితుడి వద్ద దొంగతనం చేయడం కంటే నీచమయిన వని మరొకటి లేక పోయినప్పటికీ తనకు తప్పదు. అంతకూ అది ద్రోహం అనుకుంటే తన వద్ద ఉన్నప్పుడు ఏదైనా నందర్భం వచ్చినపుడు మరొకటి, ఇప్పటిదాని కన్నా విలువైనది ప్రజెంట్ చేయవచ్చు. అయినా అలాంటి విషయాలన్నీ ఇవ్వుడు ఆలోచించకూడదు. నిజానికి చాలా కాలం నుండి నాలో దొంగబుద్ధి ఉంది.

చిన్నప్పుడే పేదరికంలో అవసరం గడవటం కష్టం అయినప్పుడు చాలా తక్కువగా, ఎవరికీ అనుమానం రాని పద్ధతిలో దొంగతనం చేయడం నాకు దాదాపుగా అలవాటు అయింది. మా కుటుంబంలో చిన్న చిన్న దొంగతనాలు నర్వసామాన్యం కనుక నాకెప్పుడు దాని గురించి ఆలోచించే అవసరం లేకపోయింది.

ప్రక్కింటివారి కూరగిన్నెలు, చెంచాలు తెచ్చి ఉంచేసుకునే మా అమ్మా, ఎక్కడెక్కడి నుండో ఆఫీసుల్లో ఫేనులు, ఎలక్ట్రిక్ సామాన్లూ, ఫర్నిచర్ దొంగతనంగా తెచ్చి అమ్ముకునే నాన్నతో పాటే నేను కూడా చిన్ననాడే స్కూల్‌లో ఎవరెవరివో పుస్తకాలు దాచేసి కోమటివాడికి పావలాకో, అర్ధరూపాయికో అమ్మేసేవాడిని.

తరువాత తరువాత తెల్సింది నేను చేస్తున్నది

చాలా తప్పని.

ఏది ఏమయినా మా పెద్దవారి వారసత్వం వలన కాబోలు నాకా దొంగబుద్ధి మాత్రం చిరస్థాయిగా ఉండిపోయింది. అందుకోసం నేనొక నియమం పెట్టుకున్నాను. నాకు అత్యంత అవసరమైతే తప్ప 'దొంగతనం' చేయరాదని.

అయితే ఈనాటి నా అవసరం మీకందరకూ చాలా చిన్నదిగా కనిపిస్తుంది కానీ అది నాకు చాలా క్లిష్ట పరిస్థితి. నాకే కాదు మధ్యతరగతి బేషజంతో, డాంబికంతో బ్రతికే నిరుపేదలందరికీ ఇలాంటివి సర్వసామాన్యం.

నా చిన్నప్పటి స్నేహితుడు మరో రెండ్రోజుల్లో నా వద్దకు రాబోవడమే నా సమస్య. వాడికి నా పేదరికం తెలియకూడదనే నా కోరిక. వాడు నా వద్ద ఉన్న రెండు మూడు రోజులైన దర్జాగా ఎంజాయ్ చెయ్యాలంటే కనీసం నా వద్ద ఒక మూడు వందల రూపాయలైనా ఉండాలి. లేదంటే చిన్ననాటి స్నేహితుడికి నేనెంత చులకన అయిపోతానో?

ఎవరిని అడిగినా నాకు ఆ డబ్బు దొరకలేదు. నిరుద్యోగిగా ఉన్ననాకు అంత పెద్ద మొత్తం అప్పు దొరకడం కష్టమే కనుక, నేను ఎప్పుడో శేఖరం బాబు వివాహం నాడు ప్రజెంట్ చేసిన ఆ వెండి బొమ్మను దాచేయాలనుకున్నాను.

శేఖర్‌బాబు చాలా ధనవంతుడు కావడంతో ఆయన గదినిండా అలాంటి షోపీస్‌లు లెక్కకు మిక్కుటంగా ఉన్నాయి. శతకోటి లింగాల్లో ఒక బోడి లింగంలా తను ప్రజెంట్ చేసిన విగ్రహం ఒక మూలన ఉంది. అది పోయినా శేఖర్‌బాబు కనీసం పోయిందని కూడా ఆలోచించడు. అది ఆయనకు గుర్తుండి కూడా ఉండదు.

కానీ ఆ బొమ్మ ఏది? ఎక్కడ పెట్టాడు అనుకుంటూ నేను అల్మారాను దీర్ఘంగా పరీక్షిస్తుండగా.

"ఏంట్రా అలా చూస్తున్నావు" అన్న శేఖరంబాబు మాటలు విని ఈ లోకంలోకి వచ్చాను.

"ఆహా ఏం లేదు ఈ అల్మారలో నేనిచ్చిన నెమలి విగ్రహం లేదేమిటా అని చూస్తున్నాను" అన్నాను.

దానికి సమాధానంగా శేఖర్‌బాబు- "అదా ఈ మధ్యన దొంగలు ఎక్కువయ్యారు లేరా? విలువైన వస్తువులు దొంగిలించాలని చూస్తున్నారు" అన్నాడు.

శేఖర్‌బాబు అన్న ఆ మాట నాకు శరాఘాతంలా తగిలింది.

శేఖర్‌బాబు అలా అంటున్నది ఎవరిని ఉద్దేశించి? ఆ మాట నన్నే ఉద్దేశించి అంటున్నట్లు నాకు తోచింది. అయినా తమాయించుకుని- "ఇన్ని విలువైన సామాన్లు బయటన ఉండగా నా గిఫ్ట్ ఒక్కటే దాచేస్తారా? ఏమిటి? మరి అదెక్కడ పెట్టావు?" అని అడిగాను.

"నిజమేరా, ఇవన్నీ విలువైన సామానులే కాదనడం లేదు. కానీ నా దృష్టిలో వాటన్నిటి కన్నా విలువైనది నువ్విచ్చినదే. ధనవంతులు ఇచ్చే కానుకలు వారి దర్జా, డంబం చూపించుకోవడానికో, తమ గొప్పతనాన్ని చాటుకోవడానికో ఇస్తారు. కానీ ఒక పేదవాడు ఇచ్చే కానుక ఎంతో అభిమానంతో కష్టపడి సంపాదిస్తాడు.. ఈ చిన్ని నెమలి విగ్రహం కొనడానికి నువ్వెంత కష్టపడి ఉంటావో నేనూహించగలను. ఈ చిన్న కానుకలోనే నీ కొండంత అభిమానం నాకు ఎల్లప్పుడూ కనిపిస్తుంది. మొన్న ఈ ఇంట్లో ఒక ఆర్టికల్ పోయింది. అది పోయినా నాకెందుకో అంత బాధ అనిపించలేదు. అదే నువ్విచ్చినది గాని పోయి ఉంటే నేను జీవితాంతం బాధపడి ఉండేవాడిని. నా మంచితనం వలనో, నా అదృష్టం వలనో నాకున్న ఒక స్నేహితుడు తన శక్తికి మించి వెలపెట్టి కొన్న ఈ అమూల్యమైన కానుకను పోగొట్టుకుంటే, దానికన్నా దురదృష్టం ఉండదని... నువ్విచ్చిన ఆ విగ్రహాన్ని నా బెడ్‌రూంలో స్పెషల్‌గా డెకరేట్ చేశాను. రా చూద్దువుగాని" అంటూ బలవంతంగా నన్ను లోపలికి తీసుకువెళ్లాడు.

నిజమే అది ప్రత్యేక స్థానంలో అలంకరింవబడి ఉంది.

వాడి అభిమానంతో నా కళ్లు చెమర్చాక, నా అల్పత్వానికి నాకే సిగ్గేసింది.

ఛీ... నేనెంత నికృష్టుడ్ని. వాడెంతో అపురూపంగా దాచుకున్న కానుకను దొంగిలించాలనుకున్నాను. నేనిచ్చిన కానుకతో కొంతకాలం వాడికి ఆనందం మిగిల్చి నా కానుకను నేనే దొంగిలించి వాడికి జీవితాంతం ఆవేదనను మిగిల్చి ఉండేవాడిని.

"అరే ఏమిటిరా ఆ కన్నీరు?"

"ఆ ఏం లేదులే" అన్నాను రాని నవ్వును పెదాలమీదకు బలవంతంగా తెచ్చుకుంటూ.

వాడనుకుంటున్నాడు తన అభిమానంతో నాకు కళ్లల్లో నీళ్లొచ్చాయని.

అయితే నాకు నా నీచపు బుద్ధికి పరిష్కారంగా నేను వాడి స్నేహాన్ని వదిలేయాలి అన్న నా హఠాత్ నిర్ణయానికి నాకు కన్నీళ్లొస్తున్నాయి.

"మిత్రమా, పేదరికం నాకు అనేక లేకి అలవాట్లు నేర్పిందయ్యా, దారిద్ర్యభూతం ఆవహించినపుడు, అవసరం ఎదురయినపుడు నా బుద్ధి పెడదారి పడుతుంది. అలాంటపుడు నాకు స్నేహాలు బంధుత్వాలు గుర్తుకురావు. నన్ను ఎంతో ఉన్నతంగా ఊహించుకున్న నా స్నేహితుడా! నాలాంటి అల్పుడ్ని గొప్పగా ఊహించుకుంటున్న నీకు, నా అల్పత్వాన్ని ఏదొకనాడు ప్రదర్శించి నీ తీయని ఊహను చెదు చేయలేను. అందుకోసమే ఇకపై నేను మీ ఇంటికి రాను.

రావడం మానుకుంటాను. నీలాంటి గొప్ప స్నేహితుడిని కలుసుకోవడం బాధ అనిపించి, నాలో ఉన్న ఈ చెడు అలవాటును పూర్తిగా మానుకున్ననాడు నీ ఊహలో ఉన్నంత ఉన్నతుడిగా నీ దగ్గరకు వస్తాను" అని నాలో నేనే ప్రతిజ్ఞ చేసుకున్నాను.

అదే నాలాంటి వాడికి నిష్కృతి. దాని ద్వారానే నా దురలవాట్ల నుండి విముక్తి.

## దివ్య గర్భవతి అవ్వాలని కలలు కంటుందా?

దివ్యభారతి పెళ్ళి సాజిద్ నాడియువాలతో అయ్యిందని (ఇంకా వాళ్ళిద్దరు డిక్లేర్ చేయలేదు) అందరికీ తెలిసిన విషయమే.

ఇటీవల దివ్యభారతి మాటల్లో చాలా మటుకు పిల్లల గురించే వుంటున్నాయట. కొన్ని కొన్ని సందర్భాల్లో తను తల్లినైతే ఎలా వుంటుందో అనే అనుమానాన్ని కూడా వ్యక్త పరుస్తుందట.

నిజం దాచినా దాగదు. ఇపుడు కాకున్నా కొన్ని నెల్ల (3 నెలల) తరువాత మాత్రం అందరికి తెలుస్తోంది కదా!

